# కమలాపూర్‌లో కుల బహిష్కరణ సెగలు


పరిష్కరించిన హన్మకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,
మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి, జిల్లా బి.సి. అభివృద్ధి అధికారి, కమలాపూర్ తహసీల్దార్ సురేష్.
సీఐ: హరికృష్ణ.
ఎస్సైలు: వి. దిలీప్, ఎ. మధు.
సిబ్బంది: హెడ్ కానిస్టేబుల్స్ మార్క వెంకటేశ్వర్లు, కే. వీరస్వామి.
కుల మంటలు ఆర్పిన ఖాకీలు
మత్స్య కార్మికుల మధ్య ఏళ్లనాటి వివాదానికి సీఐ హరికృష్ణ మార్క్ పరిష్కారం.

**లిసామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** ప్రత్యర్థుల చేతులు కలిపిన పోలీసులు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని హితబోధదఒక్కటైన మత్స్యకారులు,కమలాపూర్‌లో అధికారుల ఉమ్మడి విచారణ సుఖాంతం. బి.సి. కమిషన్ ఫిర్యాదుపై రంగంలోకి దిగిన హనుమకొండ ఆర్డీఓ, పోలీస్ యంత్రాంగం. 200 మంది కార్మికుల సమక్షంలో సీఐ, ఎస్సైల సమక్షంలో సయోధ్య, గతాన్ని విస్మరించి ఒకటైన కులస్థులు. మానవత్వమే మిన్న,కమలాపూర్ సీఐ హరికృష్ణ బృందానికి గ్రామస్తుల నీరాజనాలు. మీకు ఏ సమస్య రాదు, మేమున్నాం, అంటూ భరోసా ఇచ్చిన సీఐ, ఎస్సైలు., పోలీసుల చొరవతో ముగిసిన సామాజిక బహిష్కరణ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు. ప్రత్యర్థుల చేతులు కలిపిన సిఐ హరికృష్ణ, బృదాం, హన్మకొండ జిల్లా, కమలాపూర్ మండల కేంద్రమైన,మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో గత కొంతకాలంగా నెలకొన్న సామాజిక బహిష్కరణ వివాదం అధికారుల చొరవతో సుఖాంతమైంది. ఇక నుండి మీకు ఎలాంటి సమస్యలు తలెత్తవు అని భరోసా ఇస్తూ, కమలాపూర్ సీఐ ఎల్కటూరి హరికృష్ణ ప్రత్యర్థుల చేతులు కలిపి ఐక్యమత్యం చాటారు. పోలీసుల సమయస్ఫూర్తి: కత్తులు దూసుకునే స్థాయికి చేరిన ఈ వివాదాన్ని కమలాపూర్ పోలీసులు ఎంతో చాకచక్యంగా పరిష్కరించారు. ఉమ్మడి విచారణ అనంతరం సిఐ హరికృష్ణ, ఎస్సైలు వి. దిలీప్, ఎ. మధు ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సామాజిక బహిష్కరణ వంటివి చట్టరీత్యా నేరమని, అందరూ ఒకే కులస్థులుగా కలిసి ఉండాలని హితబోధ చేశారు. పోలీసుల విజ్ఞప్తితో మనసు మార్చుకున్న ఇరువర్గాల నాయకులు, సభ్యులు ఒకరికొకరు చేతులు కలుపుకుని పాత విభేదాలకు స్వస్తి పలికారు. విచారణ నేపథ్యం: మత్స్య పారిశ్రామిక సంఘంలో ఆర్థిక అక్రమాలపై ప్రశ్నించినందుకు తమను కులం నుండి బహిష్కరించారని బండి రాజు,ఇతరులు తెలంగాణ బి.సి. కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హనుమకొండ ఆర్డీఓ ఆధ్వర్యంలో జరిగిన క్షేత్రస్థాయి విచారణలో సుమారు 200 మంది మత్స్యకారులు పాల్గొన్నారు. వివాదం ముగిసి అందరూ ఒక్కటి కావడంతో మత్స్య కార్మిక కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. తమ సమస్యను కంటిరెప్ప పాటున పరిష్కరించి, తమకు అండగా నిలిచిన సిఐ హరికృష్ణ, ఎస్సైలు దిలీప్, మధు మరియు ఇతర సిబ్బందికి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కమలాపూర్ గ్రామానికి చెందిన బండి రాజు మరియు ఇతరులు తమపై సామాజిక బహిష్కరణ, జరుగుతోందని, తమ కులానికి చెందిన కొందరు వ్యక్తులు తమను సామాజికంగా, వృత్తిపరంగా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. , కమలాపూర్ గ్రామంలోని మత్స్య కార్మిక సంఘం,.



మత్స్యశాఖ అధికారి, హనుమకొండ.జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి,తహసీల్దార్, కమలాపూర్. తదుపరి చర్యలు, అధికారులు కలిసి ఉమ్మడి తనిఖీ నిర్వహించి ఫిర్యాదుదారులతో మరియు గ్రామస్థులతో మాట్లాడి వాస్తవాలను తెలుసుకోవాలి. తమ శాఖల పరంగా నివేదికలను సమర్పించాలి, తద్వారా తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు చర్యలు తీసుకున్న నివేదిక పంపబడుతుంది. గమనిక: ఈ నోటీసు ప్రకారం నేడు (జనవరి 20న) విచారణ జరిగింది. పై అధికారులు సంయుక్తంగా ఇరు వర్గాలకు నచ్చజెప్పి సమస్యను పరిష్కరించే చేతుల్లో చేతులు కలిపే ఆ సమస్యను నిర్వీర్యం చేశారు. ఇరు వర్గాల మత్స్య కార్మికులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బహిష్కరణ వంటి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించినందుకు బాధితులు మరియు మత్స్య కార్మిక కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. తమకు అండగా నిలిచిన ఆర్డీఓకి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు, ఎస్ఐలకు ఇతర అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన చుట్టుపక్కల గ్రామాల్లో ఆదర్శప్రాయంగా నిలిచింది.

## పద్మశాలి దైవ బంధువైన మార్కండేయ జయంతి



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొప్ప శివశంకర్ ఆధ్వర్యంలో పద్మశాలి దైవ బంధువైన మార్కండేయ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొని మార్కండేయునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసి సాంబయ్య, తుమ్మ శోభన్ బాబు, పోరండ్ల రమేష్, కనుకుంట్ల అరవింద్, మిట్టపల్లి ప్రభాకర్, గాజుల సతీష్, పులికంటి ప్రభాకర్, దాసి శంకరయ్య, పోరండ్ల కుమారస్వామి, మెండు రమేష్, చేరాల సారంగం తదితర పద్మశాలి కునస్తులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహణ





**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ ;** కమలాపూర్, పట్టణ,సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి మేడారం వడ్డే పూజారుల చేత మాజీ సర్పంచ్ శనిగరపు సమ్మయ్య బహుకరించిన నూతన సమ్మక్క సారలమ్మ ధ్వజస్తంభాలను, గ్రామంలోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి, జాతర చైర్మన్ చీరాల రోహిత్ నేతృత్వంలో, డప్పు చప్పులతో, జాతర గద్దెల వద్ద ప్రతిష్టించి పునర్నిర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, సర్పంచ్ పబ్బు సతీష్, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మౌటం బాలాజీ, మౌటం రమేష్, పెరుమాండ్ల పరుశు రాములు, చందుపట్ల నరసింహారెడ్డి, పోడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, జనగాని శివకృష్ణ, ఆన్‌కార్ అశోక్ జీ, ఆడెపు విజయ, కోల్గూరి కుమార్, ఆడెపు శ్రీకాంత్, మొగిలిచర్ల శ్రీనివాస్, వైనాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాతర్లపల్లిలో పేదల ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



15 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సహకారంతో 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను శనివారం ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇల్లందకుంట మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోడం రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కోడం రజిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గతంలో పేదలు ఇంటి కోసం ఎదురుచూసిన పరిస్థితులను మార్చి, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా విడతల వారీగా ఆర్థిక సహాయం అందించి పేదల స్వంత ఇంటి కలను నిజం చేస్తున్నదని తెలిపారు. పేదల ఆశయాలను అర్థం చేసుకుని, నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా పాలన సాగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే ఈ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ప్రణవ్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బైరెడ్డి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోడం శ్రీనివాస్, కొడారి కొండాల్, చల్లూరి తిరుమల, గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ చల్లూరి కుమార్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టేకూర్తి మోడల్ స్కూల్‌లో కిచెన్ షెడ్ భూమిపూజ



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలం టేకూర్తి గ్రామంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల కోసం నిర్మించనున్న కిచెన్ షెడ్‌కు ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్డర్ కాపీ మేరకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమని ప్రభుత్వం భావించి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కిచెన్ షెడ్ నిర్మాణం పూర్తయ్యిన అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా అందుతుందని తెలిపారు. టేకూర్తి మోడల్ స్కూల్ అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. పాఠశాల పురోగతికి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, అధికారులు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో, నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యేలా సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ప్రభుత్వానికి, అధికారులకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు

## షాద్ నగర్ లో గోల్డ్ మ్యాన్



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో గోల్డ్ మ్యాన్ శ్రీనివాస్ రెడ్డి పలువురు మిత్రులతో కలిశారు. లింగారెడ్డిగూడెం వద్ద టీ వరల్డ్ వద్ద కాసేపు మిత్రులతో కలిశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ కేపి, రాఘవేందర్ గౌడ్ ఆనంద్ ప్రవీణ్ యాదవ్ తోపాటు సాహిత్య అకాడమీ తెలంగాణ చైర్మన్ మల్లేష్ గౌతమ్ తదితరులు ఆయనతో కలిశారు ఈ సందర్భంగా శాలువాతో మల్లేష్ గౌతమ్ సన్మానించారు. అదేవిధంగా గోల్డ్ మాన్ శ్రీనివాస్ రెడ్డితో టీ వరల్డ్ యజమాని, ఫరూక్ నగర్ మహేష్ తదితర స్థానికులు కూడా ఫోటోలు దిగారు..

## ల్లా గోపాలమిత్ర కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా యాటెల్లి ఆంజనేయులు ఏకాగ్రీవం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం తేదీ 21 /01/2026 రోజున జనగామ జిల్లా గోపాలమిత్ర కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో గోపాలమిత్ర సంఘం కమిటీని ఎన్నిక నిర్వహించగా జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం అధ్యక్షులుగా యాటెల్లి ఆంజనేయులు ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు గౌరవ అధ్యక్షులుగా కొంపల్లి నాగేష్ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు ఉపాధ్యక్షులు చండి కుమార్ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా కొంపెల్లి పర్షరాములు కోశాధికారి రాగిరి సమ్మయ్య ని ఎన్నుకోవడం జరిగింది సహాయ కార్యదర్శిగా నునావత్ జాగ్మల్ ని ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నిక ను జనగామ జిల్లా గోపాలమిత్ర సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నిక జనగామ జిల్లా గోపాలమిత్ర సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## శ్రీ ఉమామహేశ్వర స్వామి పూజ లో డీసీపీ.




**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ, జనవరి 21 (క్విక్ టుడే న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు ఈ సందర్భంగా అయ్యగారు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలోని లింగాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్ స్వయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక హారతి సమర్పించారు. మాఘమాస ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన డీసీపీ, జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

## జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం అధ్యక్షులుగా యాటెల్లి ఆంజనేయులు ఏకాగ్రీవం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా గోపాలమిత్ర కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో గోపాలమిత్ర సంఘం కమిటీని ఎన్నిక నిర్వహించగా జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం అధ్యక్షులుగా యాటెల్లి ఆంజనేయులు ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కొంపల్లి నాగేష్ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు చండి కుమార్ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది .ప్రధాన కార్యదర్శిగా కొంపెల్లి పర్షరాములు,కోశాధికారి రాగిరి సమ్మయ్య ని ఎన్నుకోవడం జరిగింది .సహాయ కార్యదర్శిగా నునావత్ జాగ్మల్ ని ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నిక ను జనగామ జిల్లా గోపాలమిత్ర సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక జనగామ జిల్లా గోపాలమిత్ర సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గోపాల మిత్రుల అభివృద్ధికి కృషి చేస్తానని , ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం మార్గం చూపుతానని వారు అన్నారు.

## భీమన్న దేవునికి పూజలు నిర్వహించిన సీతక్క



**సామాన్యుడి అస్త్రం బాల్కొండ :** మెండోరా మండల కేంద్రం పర్యటనలో బాగంగా సావెల్ గ్రామంలో ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో మంత్రి సీతక్క భీమన్న దేవునికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. అంతకముందు నాయకపోడు సంఘం సభ్యులు పూలమాల శాలువాలతో సత్కరించి మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ఆదివాసీలకు , బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతీ పథకాలు ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమెతో పాటు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి, అధికారులు , ప్రజాప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు , గ్రామ సర్పంచ్ కంచు శ్యామల ముత్యం , ఉప సర్పంచ్ చిట్యాల రాజ్ కుమార్, సంఘ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు ఉన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

**బైరగోని అయాన్స్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా**

**సామాన్యుడి అస్త్రం జనగామ** బైరగోని అయాన్స్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బైరగొని శ్వేత కుమార్ స్వామి గౌడ్ మాతా శిశు ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న బైరగొని అయాన్స్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు నక్కఓని గూడెం బచ్చన్నపేట మండలం నుండి వచ్చి బైరగోని శ్వేత కుమారస్వామి గౌడ్ వచి ఎంతమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి



ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల



యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్,బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్ , బొట్ల రమేష్ ,కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రస్థాయి మిని కవితల పోటీలు

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక 7వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రస్థాయి మిని కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ ప్రకటించింది బుధవారం జనగామలో ఐక్యవేదిక సమావేశం లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షతన జరుగగా వేదిక అధ్యక్షుడు జి.కృష్ణ వివరాలు వెల్లడించారు. సామాజిక అంశాలపై 10 వరసలు మించకుండా కవితలు రాసి పంపాలి, కవిత స్వీయ రచన అని ధృవీకరించాలి.సోషల్ మీడియాలో గాని పేపర్ లో గాని ప్రింట్ అయినదై ఉండకూడదు.

ప్రథమ బహుమతిగా రూ.1500/- ద్వితీయ బహుమతిగా రూ 1000/- తృతీయ బహుమతిగా రూ. 500 నగదు అందజేస్తారు. ఒక్కరు ఒక్క కవిత మాత్రమే



రాసి పంపాల్సి ఉంటుంది పోటీలకు పంపిన కవితలన్ని కలిపి సంకలనంగా అచ్చువేసి మార్చిలో జరిగే వార్షికోత్సవంలో ఆవిష్కరిస్తారు. పోటీలో పాల్గొన్న విజేతలకు పారితోషికంతో పాటూ జ్ఞాపిక, శాలువతో ఘనంగా సత్కారం అలాగే కవితలు పంపిన కవులకు సన్మానం చేస్తారు ఆసక్తి కలిగిన కవులు,కవయిత్రులు పెట్లోజు సోమేశ్వరాచారి పోన్ నంబర్ 99489 89778, డాక్టర్ వేముల సదానందం పోన్. 99897 58025 నంబర్లు వాట్సఫ్ కు కవితలు ఫిబ్రవరి 10తేది వరకు పంపించి నమోదు చేసుకోవాలని కృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, పానుగంటి రామమూర్తి, పొట్టబత్తిని భాస్కర్, గద్దం మనోజ్ కుమార్ గౌడ్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్, మసురం రాజేంద్రప్రసాద్, మాన్యపు భుజేందర్ పాల్గొన్నారు.

# ఈనెల 25వ తేదీ నుండి 28 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరిగే 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**సామాన్యుడి అస్త్రం జనగామ** జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య ఎండి షబానా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా మహాసభలు జయప్రదం చేయాలని జనగామ జిల్లా కేంద్రంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించి బెలూన్స్ ఎగరవేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య ఎండి షబానా పాల్గొని మాట్లాడారు జనగామ పట్టణంలోని ఐదవ వార్డు ఎస్ రెడ్డి నగర్ లో ఐద్వా పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి జెండా ఆవిష్కరించి మాట్లాడారు పోరాటాల చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలో మొదటిసారిగా జరుగుచున్నవి 14వ జాతీయ మహాసభలు ఆర్టీసీ కళ్యాణమండపం లో నాలుగు రోజులు జరుగు మహాసభ ల లో అన్ని రాష్ట్రాల నుండి 1000 మంది ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొననున్నారు దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించనున్నారు మహాసభలలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పని భద్రత విద్యా వైద్యం ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా ఉంచాలని డ్వాక్రా మహిళల సమస్యలపై అంగన్వాడీ ఆశ వర్కర్లకు గౌరవ వేతనం కాదు కనీస వేతనం ఇవ్వాలని సనాతన ధర్మం పేరుతో మహిళల్ని ఇంటికే పరిమితం చేసే మనుధర్మం వద్దని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అమలు చేయాలని మానవ హక్కుల్ని కాపాడుకోవాలని పోరాడి సాధించుకున్న మహిళా చట్టాలని అమలు చేయాలని చేయాలని సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఈ మహాసభలు నాంది కానున్నాయన్నారు జనవరి 25వ తారీకు హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యురాలు అనిత పల్లెర్ల





లలిత అంజమ్మ బిట్ల లక్ష్మి మచ్చ యాదలక్ష్మి శ్రీపతి మమత బాలమణి గౌసియా ప్రభావతి శ్యామల రజిత ముసిపట్ల జయ తాటి వసంత పావని లక్ష్మి సరిత మహిళలు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**సామాన్యుడి అస్త్రం గుండాల :** విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం గుండాల మండలంలో జరిగింది. గుండాల మండలం, నాగారం గ్రామానికి చెందిన ఈసం అనిల్ (27) విద్యుత్ శాఖ అనుమతిలేకుండా యాపలగడ్డ డబుల్ బెడ్ రూం దగ్గర, ట్రాన్సుఫార్మర్ ఫీజ్ వేసేందుకు ప్రయత్నిస్తూండగా ప్రమాదశాత్తు విద్యుత్ వైర్ తగిలి గుండాల పీహెచ్సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సైదా రహుఫ్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం ఇల్లెందుకు తరలించి, అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# తురుబాక గ్రామంలో కుట్టు మిషన్ల పంపిణీ



**బయోచార్ కార్యక్రమం పై అవగాహన**

**సామాన్యుడి అస్త్రం గుండాల:** ముత్తాపురం పంచాయతీ పరిధిలోని తురుబాక గ్రామంలో బుధవారం రోజున గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారత లక్ష్యంగా కీలక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా పత్తి పంట అవశేషాలతో బయోచార్ (దీఅశీవ్మొుతీ) తయారీ మరియు వినియోగంపై రైతులు, మహిళా రైతులకు అవగాహన కల్పించారు. బయోచార్ వాడకంతో నేల సారవంతం పెరగడమే కాకుండా పంట దిగుబడులు మెరుగవుతాయని, రసాయన ఎరువుల వినియోగం తగ్గి ఖర్చులు తగ్గుతాయని వివరించారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ దీకొండ దుష్యంత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతుల ఆదాయం పెంచడం గ్రామ స్వరాజ్య సంస్థ ముఖ్య లక్ష్యమని తెలిపారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దే ఆదాయం పొందగలరని పేర్కొన్నారు. అలాగే బయోచార్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర వ్యవసాయానికి దోహదపడుతుందని చెప్పారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో మహిళల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని, సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు శ్రీ చలపతి మాట్లాడుతూ, రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ పద్ధతులను గ్రామ స్థాయిలో అమలు చేయడం చాలా అవసరమని, బయోచార్ వంటి కార్యక్రమాలు రైతుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఫీల్డ్ కోఆర్డినేటర్లు పెండకట్ల హరికృష్ణ, గంగాధరి హరీష్, అలాగే ఆఫీస్ ఇన్‌చార్జ్ రెగళ్ల రవి కుమార్ ముఖ్య పాత్ర పోషించారు. గ్రామ స్వరాజ్య సంస్థ భవిష్యత్తులో కూడా మహిళా సాధికారత, రైతు సంక్షేమానికి సంబంధించి ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో చైతన్య శంఖారావం

**నియమాలే ప్రాణ రక్షణగాడ బాధ్యతాయుత వాహనదారులకు సన్మానంలి**

**వాహనదారులను అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. సాయి రమేష్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు) సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో రవాణాశాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా రోడ్డు భద్రతా నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ ప్రయాణిస్తున్న వాహనదారులను అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. సాయి రమేష్ ప్రత్యేకంగా ప్రోత్సహించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాల్లో ఆదర్శంగా నిలిచిన వాహనదారులను రోజా పూలతో అభినందించి, భద్రతపై వారి చైతన్యాన్ని ప్రశంసించారు. అదేవిధంగా, నిబంధనలు అతిక్రమిస్తూ ప్రయాణిస్తున్న వాహనదారులకు రహదారి భద్రత ప్రాధాన్యతను వివరించారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపరాదని, మొబైల్ వినియోగం ప్రమాదాలకు కారణమవుతుందన్న విషయాలను స్పష్టంగా తెలియజేస్తూ, “నియమాలే ప్రాణ రక్షణ” అన్న సందేశాన్ని ప్రజల్లో బలంగా నాటారు. ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లా రవాణాశాఖాధికారి కే.వి. ప్రకాష్ రావు (డి టీ ఓ,)మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్నాయని అధికారులు తెలిపారు. రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా, ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని వెల్లడించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి వాహనదారి కర్తవ్యమని ఈ కార్యక్రమాలు మరోసారి గుర్తు చేశాయి. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జిల్లాలో ప్రజల్లో చైతన్యాన్ని పెంచుతూ విజయవంతంగా కొనసాగుతున్నాయి.

## మన్యం మూగబోయిన గొంతు దుడ్డు సత్యనారాయణ దారి ఎటు.....???

**తండ్రి నీడ కోల్పోయిన గాయకుడుడ కుటుంబ భారంప్రజా చైతన్య మధ్య నిశ్శబ్ద పోరాటం....**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఒకప్పుడు అల్లూరి సీతారామరాజు జిల్లా లో మార్మోగిన గొంతు ఆదివాసీ గుండెల్లో నిప్పులు రేపిన పాట పోరాటాలకు ఊపిరి పోసిన స్వరండఅయిన మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ ఈ రోజు నిశ్శబ్దంలోకి జారిపోయారా...? మన్యం ప్రజల ఆశలు, కన్నీళ్లు, పోరాటాలను తన గొంతులో మోసిన ప్రజా గాయకుడు దుడ్డు సత్యనారాయణ ఇప్పుడు కనిపించడం లేదుడ వినిపించడం లేదు. తండ్రి అనారోగ్యండ ఆపై తుఫాను తండ్రి అనారోగ్యం మొదలైన నాటి నుంచే అతని జీవితం నెమ్మదిగా ఆగిపోయింది. పాటల నుంచి దూరండ సభల నుంచి వెనకడుగుడ సమాజ సేవకు విరామం. అదే సమయంలో తండ్రి చికిత్స పొందుతున్న కిమ్స్ ఆసుపత్రి ఐసీయూలోనే సత్యనారాయణకు గుండెపోటు రావడం మన్యం ప్రజలను కలచివేసిన దృశ్యం. బతికినవాడుడ కానీ కుంగిపోయిన మనసుతో. తండ్రి మరణండ విరిగిపోయిన మన్యం స్వరం తండ్రి మరణం అతని జీవితంలో తీరని శూన్యతను మిగిల్చింది. ఆ బాధ నుంచి తేరుకునే లోపే అతను తన తండ్రి పేరునే తన పేరుగా మార్చుకున్నాడు. ఇది కేవలం పేరు మార్పు కాదుడ ఒక తండ్రికి చేసిన మౌన నివాళి. అప్పటి నుంచి ఇంటికే పరిమితమైనట్టు తెలుస్తోంది. మన్యం వీధుల్లో వినిపించిన పాటలు ఇప్పుడు గదిలోని నిశ్శబ్దానికి పరిమితమయ్యాయి. కుటుంబ భారండ ఒంటరి పోరాటం ఇంతవరకు కుటుంబాన్ని నడిపించిన తండ్రి లేని పరిస్థితిలో అన్ని బాధ్యతలు ఒక్కసారిగా అతని భుజాలపై పడిపోయాయి. ఆదివాసీ సమాజం కోసం పాడిన గొంతు ఇప్పుడు తన ఇంటి అవసరాల కోసం మౌనమైంది. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ పాత ప్రజా గాయకుడిని చూడగలమా? మళ్లీ మన్యం తన పాటను వినగలదా? ఈ ప్రశ్నలు సమాధానం లేకుండా గాలిలో తేలుతున్నాయి. ఎదురుచూపుల మధ్య ఆశ ఏదైనా సరేడ ఈ నిశ్శబ్దం శాశ్వతం కాదని మన్యం ఆశిస్తోంది. శారీరకంగా, మానసికంగా కోలుకొని మళ్లీ ఆదివాసీ సమాజానికి తన గొంతును అంకితం చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కుటుంబ బాధ్యతలు ఒక వైపు ప్రజా చైతన్య గానం మరో వైపు ఈ రెండింటి మధ్య నిలిచిన గాయకుడి దారి ఎటైనా, మన్యం మాత్రం తన స్వరం తిరిగి రావాలని ఎదురుచూస్తూనే ఉంది.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి..

**బూర్గుల గ్రామంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన చాకలి జంగమ్మ, లింగారెడ్డిగూడెం నరసింహులు లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులని నేరుగా లబ్దిదారుని గ్రామంలోని వారి గృహానికి వెళ్లి అందజేశారు ఫరూఖ్ నగర్ మండల్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వార్డ్ సభ్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పవన్ కుమార్ లింగారెడ్డిగూడెం శేఖర్ రమేష్ సీనియర్ నాయకులు గొంది సాయి రెడ్డి, సి ఎల్లయ్య చక్కటి ప్రభాకర్ హరికృష్ణ,సురేష్ పుల్లని రమేష్ ఎల్ నర్సింలు, కుమ్మరి యాదయ్య,యుగంధర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు..

